407) లలిత

ప॥ ఆతనిమూలమే జగమంతా నిది। ఆతుమతో హరి కీలుఅయివుండుగాని॥

చ॥ మచ్చరము లేకున్నను మనసే రామరాజ్యము। వచ్చినట్టె వచ్చితేను వలపే చవి।
యెచ్చుకుందు లేకున్న నెక్కడైనా సుఖమే। యిచ్చకుడై హరి తన కియ్యవలెగాని॥

చ॥ నెట్టుకొని నడచితే నిజమే మూలధనము। పట్టినదే వ్రతమైతే భవమే మేలు।

***************************************************************************************



***************************************************************************************

జట్టిగా నొనగూడితే సంసారమే ఫలము। యిట్టె హరి దనకు నియ్యవలెగాని॥

చ॥ చెప్పినట్టు సేసితేను చేరి దేహమే చుట్టము। తప్పులు లేనిదైతే ధర్మమే సొమ్ము।
చొప్పునహరిదాసులు సోదించి చూచిన దిది। యెప్పుడు శ్రీవేంకటేశు డియ్యవలెగాని॥